క్లుప్తంగా

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

కమలాపూర్ : మండలంలోని శనిగరం, మాదన్నపేట గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను మంగళవారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల ఇన్‌చార్జ్ శనిగరపు రవీందర్, మండల అధ్యక్షుడు ముత్యాల రమేశ్ తెలిపారు. శనిగరం గ్రామ శాఖ అధ్యక్షుడిగా చెరిపెల్లి మహేందర్, ఉపాధ్యక్షులుగా చెరిపెల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా చెరిపెల్లి ప్రవీణ్, కార్యదర్శిగా చెరిపెల్లి సుధాకర్, సహాయ కార్యదర్శిగా అల్లకొండ సంతోశ్, కోశాధికారిగా వక్కల దిలీప్, గౌరవ అధ్యక్షులుగా బొచ్చు ఆమోస్, చెరిపెల్లి మనోహర్ ఎన్నికైనట్లు తెలిపారు. మాదన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడిగా పాముకుంట్ల రమేశ్, ఉపాధ్యక్షుడిగా మట్టివాడ సునీల్, కార్యదర్శిగా మిట్టపెల్లి సునీల్, సహాయ కార్యదర్శిగా కోహెడ వీరస్వామితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

పండుగలా పాఠశాలలను పునఃప్రారంభించాలి

ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు

పరకాల : పండుగా వాతావరణంలో పాఠశాలలను పునఃప్రారంభించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. 2025–26 విద్యాసంవత్సరానికి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచితంగా యూనిఫాం, పుస్తకాల పంపిణీ చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి గ్రామపంచాయతీ సిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని కోరారు.

నియామకం

శాయంపేట : బహుజన సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మారపల్లి విజయ్‌కుమార్, శాయంపేట మండల అధ్యక్షుడిగా మారపల్లి సుధాకర్‌ను నియమిస్తూ ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు క్రాంతికుమార్ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. తమ నియామకానికి సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షుడు క్రాంతికుమార్‌కు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడికి ఇరువురు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్ల మార్పు

శాయంపేట : విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు మార్పు అయినట్లు విద్యుత్ శాఖ ఏఈ చందూలాల్ మంగళవారం తెలిపారు. శాయంపేట విద్యుత్ శాఖ ఏఈ చందూలాల్ 8712484639, శాయంపేట సబ్ ఇంజనీర్ చుక్కరావు 8712484642, లైన్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ 8712484681, పెద్దకోడెపాక లైన్ ఇన్‌స్పెక్టర్ ఎండీ.మహబూబ్‌అలీ 87124484680, సబ్ స్టేషన్ 8712484641, ప్రగతి సింగారం సబ్ స్టేషన్ 87124484638, కొప్పుల సబ్ స్టేషన్ 8712484636, గట్లకానిపర్తి సబ్ స్టేషన్ 8712484634, పెద్దకోడెపాక సబ్ స్టేషన్ 8712484635, ప్రగతి సింగారం లైన్‌మెన్ సంపత్ 8712484637, తహరాపూర్ లైన్‌మెన్ సోమ్లా 8712484643, శాయంపేట లైన్‌మెన్ రాజ్‌కుమార్ 8712484640 ఈ నంబర్లపై అందుబాటులో ఉంటారని ఆయన వెల్లడించారు. వినియోగదారులకు ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించాలని కోరారు.

ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు



నడికూడ : మండలంలోని పలు గ్రామాల్లో గల ఫర్టిలైజర్ షాపుల్లో మంగళవారం ఏఓ పోరిక జైసింగ్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విత్తన ప్యాకెట్‌పై తయారీ తేదీ, గడువు తేదీతో పాటు, పంటకాలం పూర్తి అయ్యే వరకు, బిల్ లేదా రసీదు తప్పకుండా భద్రంగా ఉంచుకోవాలన్నారు.

ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా రాజు



గూడ రాజు, అధ్యక్షుడు

ఐనవోలు : మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో మల్లికార్జున స్వామి ట్రాక్టర్ యూనియన్ ఎన్నిక మంగళవారం జరిగింది. అధ్యక్షుడిగా గూడ రాజు (సునీల్), ఉపాధ్యక్షుడిగా కూస విజేందర్, కార్యదర్శిగా గోపతి శేఖర్, సహాయ కార్యదర్శిగా అసిరెడ్డి రాజిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గూడ సంపత్, పెండ్లి కుమార్, ఇంతల రాజు, గోనె రాజిరెడ్డి, పెంతల రాజు నియామకమయ్యారు. తమ నియామకానికి సహకరించిన కమిటీ సభ్యులకు నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

వాహనదారుల ప్రాణాలతో చెలగాటం



వ్యవసాయ మార్కెట్ యూటర్న్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ



ఓ ఫంక్షన్‌హాల్ రోడ్డుకు వెళ్లే విధంగా తొలగించిన డివైడర్

- డివైడర్స్‌ను ధ్వంసం చేస్తున్న వ్యాపారులు
- యూటర్న్‌ల వద్ద రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

పరకాల: సేఫ్ డ్రైవింగ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన డివైడర్స్‌ను పలువురు వ్యాపారస్తులు వారి స్వప్రయోజనం కోసం ధ్వంసం చేస్తూ వాహనదారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. పట్టణంలో నాలుగేళ్ల క్రితం నిర్మించిన డివైడర్స్‌తో ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి. బస్టాండ్ నుంచి హుజూరాబాద్ రోడ్డులో గల శ్రీనివాసకాలనీ వద్ద నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన డివైడర్స్‌తో ఇప్పటికే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ నుంచి కాచం రాజవీరయ్య (అంగడి చౌరస్తా) దుకాణం వరకు నిర్మించిన డివైడర్స్‌కు మధ్యలో యూనియన్ బ్యాంక్‌కు వెళ్లేవారికి ఇబ్బందులు ఉంటాయని, కాలినడక కోసం దారి ఇవ్వగా.. కొంత కాలంగా కొందరు వ్యాపారస్తులు వారి ఇష్టానుసారంగా డివైడర్స్‌ను తొలగిస్తున్నారు. ఏకంగా వాహనాలను సైతం డివైడర్స్ మధ్య నుంచి దూసుకురావడం వలన ప్రధాన రహదారి గుండా వెళ్తున్న వాహనాలు ప్రమాదాలకు గురౌతున్నాయని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు.

డివైడర్స్ మధ్యలో ఫ్లెక్సీలు

రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు సైతం ఇబ్బందులకు దారి తీస్తున్నాయని పలువురు వాహనదారులు అంటున్నారు. ఏకంగా యూటర్న్‌ల వద్ద ఫెక్సీలు ఏర్పాటు చేయడం వలన అటువైపు నుంచి వచ్చే వాహనాలు కనపడకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. బస్టాండ్ కూడలి, అంగడి చౌరస్తా, వ్యవసాయ మార్కెట్, అంబేడ్కర్ సెంటర్ వద్ద రోజు ఏదో ఒక ఫ్లెక్సీ వెలుస్తుందని, కొందరైతే నెలల తరబడి ఫ్లెక్సీలను డివైడర్స్‌కు అంకితం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. కాగా మున్సిపల్ అధికారులు, పోలీసులు, ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఫ్లెక్సీలు కడితే తొలగిస్తాం

డివైడర్స్ మధ్యలో యూటర్న్ వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వలన ప్రమాదాలు చోటుచేసుకోవడం వాస్తమే. అలాంటి స్థలాలలోనే కాదు డివైడర్స్ మధ్యలో ఎక్కడ కూడా ఫ్లెక్సీలకు అనుమతి ఇవ్వడం లేదు. ఏవరైనా ఫ్లెక్సీలు కడితే చర్యలు తీసుకుంటాం.

– వెంకటేశ్, మున్సిపల్ కమిషనర్, పరకాల

యూరియా వినియోగం తగ్గించాలి



మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ హారిక

ధర్మసాగర్ : పంటసాగులో రైతులు యూరియా వాడకం తగ్గించాలని వరంగల్ వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు హారిక సూచించారు. మండలంలోని ఉనికిచర్ల గ్రామంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వరంగల్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు నీటి యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణ, ఎరువుల వాడకం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. అదే విధంగా రైతులకు హార్టికల్చర్ పంట సాగుపై, తాజా పద్ధతులపై విత్తనాలు, ఎరువులు, జీవ ఎరువులు వాడకంపై వివరంగా తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వాతి మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన రసీదులను భద్రపర్చడం, సాగు నీటిని ఆదాచేయటం వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఓ పాలకుర్తి రాజేశ్, ఏఈఓ దివ్య, వ్యవసాయ కళాశాల విద్యార్థులు క్రాంతిప్రియ, కురల్ అరసాన్, రైతులు, వ్యవసాయ కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ రైతుల భవిష్యత్‌కు భరోసా

- జిల్లా ఉద్యానశాఖ అధికారి అనసూయ



మెగా ప్లాంటేషన్‌లో పాల్గొన్న డీహెచ్‌ఓ అనసూయ, తదితరులు

ఐనవోలు : ఆయిల్ పామ్ సాగుచేసే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, భవిష్యత్‌లో ఆయిల్ పామ్ 100 శాతం భరోసా కల్పిస్తుందని హనుమకొండ జిల్లా ఉద్యానశాఖ అధికారి అనసూయ అన్నారు. మంగళవారం మండలంలోని కక్కిరాలపల్లి రెవెన్యూ పరిధిలోని పెరుమాండ్లగూడెం గ్రామానికి చెందిన తక్కళ్లపెల్లి చందర్‌రావు ఆయిల్‌పామ్ క్షేత్రంలో ఉద్యానశాఖ, కేవీన్ బయో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఓ అనసూయ మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు వలన కలిగే భవిష్యత్ ప్రయోజనాలను రైతులకు వివరించారు. డివిజన్ హెచ్‌ఓ సుస్మితా, కేవీన్ బయో సైన్సెస్ జిల్లా మేనేజర్ రంజిత్, మాజీ సర్పంచ్ రజిత, ఫీల్డ్ అధికారులు విక్రమ్, నాథన్ పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛపై దాడులు అరికట్టాలి



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

- జర్నలిస్టుల డిమాండ్

కమలాపూర్ : ఆంధ్రప్రదేశ్‌లో సాక్షి కార్యాలయాలపై జరిగిన దాడి ముమ్మాటికి పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడి అని, అలాంటి దాడులను అరికట్టాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఏపీలో సాక్షి కార్యాలయాలపై జరిగిన దాడులు, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. ఏపీలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని, ఇందులో భాగంగానే సాక్షి కార్యాలయాలపై దాడులకు పాల్పడుతోందని, ఇది పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. దుండగులను కఠినంగా శిక్షించాలని, అక్రమంగా అరెస్ట్ చేసిన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను హరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు గాజుల సతీశ్, గట్టు ఏడుకొండాల్‌గౌడ్, తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, మోడెం రాజ్‌కుమార్‌గౌడ్, కొనిశెట్టి మునీందర్, మౌటం శ్రీనివాస్, పులికంటి ప్రభాకర్, ఎడ్ల నాగరాజుపటేల్, పిల్లల రాజు, కొలుగూరి రాజ్‌కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపు ఖాయం

కమలాపూర్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బీజేపీ బలపర్చిన అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జరిగిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీజేపీ మూడోసారి అధికారం చేపట్టి 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశం మొత్తం సంబురాలు చేసుకుంటున్నారని అన్నారు. నరేంద్ర మోదీ పాలనలో దేశం సుభిక్షంగా ముందుకు సాగుతోందన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు స్వామి, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరిపై కేసు

వేలేరు : వ్యవసాయ బావి వద్ద భూమి పంచాయితీ విషయంలో ముగ్గురు వ్యక్తులపై దాడి చేసిన మిడిదొడ్డి రాకేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కన్నారం శివారు ఇచ్చుళ్లపల్లికి చెందిన రుద్రారపు నవీన్, మిడిదొడ్డి కొమురయ్యకు కొన్నేళ్లుగా భూముల విషయంలో గొడవలు జరుగుతున్నాయి. సోమవారం కూడా భూమి విషయంలో గొడవ జరుగగా కొమురయ్య కుమారుడు రాకేశ్ తనపై దాడిచేసి కొట్టాడని నవీన్ ఫిర్యాదు చేయగా విచారణ జరిపి రాకేశ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గడ్డికట్టలు కాల్చిన వ్యక్తిపై

మండలంలోని పీచర గ్రామానికి చెందిన ఓ రైతు సంబంధించిన వ్యవసాయ పొలం వద్ద గడ్డికట్టలు కాల్చివేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పీచర గ్రామానికి చెందిన ముప్పారపు రాజు తన వ్యవసాయ పొలం వద్ద సుమారు 400 గడ్డి కట్టలు చుట్టించి గడ్డివాము పేర్చాడు. రోజుమాదిరిగానే బావి వద్ద పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి వచ్చి ఉదయం 5 గంటల సమయంలో పాలు పితకడానికి వెళ్లగా గడ్డికట్టలు కాలిపోయి ఉన్నాయని తెలిపారు. తమ వ్యవసాయ బావి పక్కన ఉన్న ముప్పారపు పాపులుపై అనుమానం ఉందని ఫిర్యాదు చేయగా విచారణ జరిపి పాపులుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు పోషకాహారం అందించాలి



శాయంపేట : మాట్లాడుతున్న ఎంఈఓ భిక్షపతి

- ఎంఈఓ భిక్షపతి

శాయంపేట / ధర్మసాగర్ : నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని శాయంపేట ఎంఈఓ భిక్షపతి అన్నారు. మండలంలోని పెద్దకోడెపాక, పత్తిపాక కాంప్లెక్స్‌ల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన సిబ్బందికి, అలాగే ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సిబ్బందికి ప్రధానోపాధ్యాయుడు ధర్మప్రకాశ్ ప్రధానమంత్రి పోషణ్ ద్వారా అందించే మధ్యాహ్న భోజన పథకం, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భోజన తయారీ గురించి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించినప్పుడే విద్యార్థులు పరిపుష్టి కలిగిన భావిభారత పౌరులుగా తయారవుతారని అన్నారు. వంట సిబ్బంది విద్యార్థులకు రుచికరమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని సూచించారు. పాఠశాలల్లో తప్పనిసరిగా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం వంట తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శన చేస్తూ వంట పాత్రలను, పదార్థలను ఏ విధంగా శుభ్రం చేసుకోవాలో చూపించి వంట తయారు చేసి వడ్డించి రుచి చూపించారు. పెద్దకోడెపాక పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సారయ్య, పత్తిపాక పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కుమార్, మాధవి, రమేశ్ పాల్గొన్నారు.

ముగిసిన వేసవి నైపుణ్య శిక్షణ శిబిరం



మాట్లాడుతున్న ఎంఈఓ పులి ఆనందం

ఐనవోలు : వేసవి నైపుణ్య శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసిందని మండల విద్యాధికారి పులి ఆనందం అన్నారు. మండలంలోని పున్నేలు ప్రభుత్వ పాఠశాలలో వందేమాతరం ఫౌండేషన్ సహకారంతో 38 రోజుల పాటు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించగా మంగళవారం ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ హాజరై మాట్లాడారు. పిల్లల్లో చదువుపై ఆసక్తి, నైతిక విలువలు, పఠన సామర్థ్యం, గణిత భావనాల్లో చురుకుదనం కలిగించడం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వేసవి సమయాన్ని పిల్లలు చక్కగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సదానందం, ఉపాధ్యాయులు మహిపాల్‌రెడ్డి, అన్నారెడ్డి, వెంకటయ్య, బీవీఆర్ గ్రామస్తులు దేవేందర్, రాజ్‌కుమార్, సమ్మయ్య, పూర్ణచందర్, వాలంటీర్ లక్ష్మితో పాటు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనకు పోరాటం చేయాలి

- జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

ఎల్కతుర్తి : డ్రగ్స్ నిర్మూలనకు అన్ని వర్గాల ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉందని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఏప్రిల్ 21వ తేదీ నుంచి చేపట్టిన డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర మంగళవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 21వ తేదీ నుంచి చేపట్టిన డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర ఇప్పటి వరకు ఆరు మండలాల్లో పూర్తిచేసుకున్నట్లు చెప్పారు. ఎండాకాలాన్ని సైతం లెక్కచేయకుండా ప్రతీ గ్రామంలో ర్యాలీలు తీస్తూ మహిళలను, విద్యార్థులను, యువకులను, రాజకీయ నాయకులను ప్రజా సంఘాలను సమీకరించి డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను వివరించారు. యువకులు చిన్న వయస్సులోనే డ్రగ్స్‌కు అలువాటు పడి చదువుకు దూరమై అనారోగ్యాల భారిన పడి అర్థాంతరంగా చనిపోతున్నారని అన్నారు. దీంతో తల్లిదండ్రుల కలలు చెదిరిపోతున్నాయని అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని రాష్ట్రంలో లేకుండా చేయాలని అందుకు అన్ని వర్గాల ప్రజలు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జేఏసీ కో ఆర్డినేటర్ ద్యాగల సారయ్య, అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాశ్, టీపీసీసీ సభ్యుడు బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, ఏపీఎం రవీందర్, జగదీశ్, కుమారస్వామి, జగన్, సాతూరి చంద్రమౌళి, సీసీలు శ్రీనివాస్, రవీందర్, హైమావతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వర్ణలత, సరోజన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే ‘భూ భారతి’



కమలాపూర్ : మాట్లాడుతున్న ఆర్డీఓ రమేశ్ రాథోడ్



శాయంపేట : దరఖాస్తులను స్వీకరిస్తున్న తహసీల్దార్

హనుమకొండ ఆర్డీఓ రమేశ్ రాథోడ్

కమలాపూర్ : భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని హనుమకొండ ఆర్డీఓ రమేశ్ రాథోడ్ అన్నారు. మండలంలోని ఉప్పల్‌లో మంగళవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని రకాల భూ సమస్యలు పరిష్కారమయ్యే ఈ చట్టాన్ని ప్రజలు, రైతులు వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం వివిధ భూ సమస్యలకు సంబంధించి పలువురు రైతుల అందించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్ పర్సన్ తౌటం ఝాన్సీ రవీందర్, తహసీల్దార్ సురేశ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

రైల్వే వంతెన కోసం స్థల పరిశీలన

మండలంలోని ఉప్పల్ నుంచి ఉప్పులపల్లి గ్రామ శివారు చిన్న చెరువు మత్తడి పరిసరాల్లో గల శ్రీమహా లింగమయ్య దేవస్థానం వరకు రైల్వే వంతెన కోసం రైల్వే ఏడీఈ బండారి మనోజ్‌కుమార్ గుప్తాతో కలిసి ఆర్డీఓ క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేశారు. ఇక్కడ వంతెన నిర్మాణానికి అధికారులు సుముఖత వ్యక్తం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పూసాల ప్రకాశం తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేశ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ర్యాకం మొండయ్య, ఆలయ కమిటీ సభ్యులు రమేశ్, ఆర్‌అండ్‌బీ అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శాయంపేటలో..

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం తహసీల్దార్ కల్వల సత్యనారాయణ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యల పరిష్కారానికి రైతుల అందించిన దరఖాస్తులను స్వీకరించినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పరకాల : మున్సిపాలిటీలో విలీనమైన రాజిపేట గ్రామంలో మంగళవారం చేపట్టిన భూ భారతి గ్రామసభలో 63 దరకాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు రైతులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

కమలాపూర్ : మంత్రివర్గ విస్తరణలో బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని ఏఎంసీ చైర్ పర్సన్ ఝాన్సీరాణి అన్నారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుడు పోడేటి భిక్షపతి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వంలో బహుజనవాదం విరాజిల్లుతోందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రి మండలిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నత స్థానాల్లో ఉన్నప్పటికీ మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, బీసీ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రులుగా, ఎస్సీ అయిన రామచంద్రనాయక్‌కు డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం కల్పించి కాంగ్రెస్ పార్టీ బహుజనుల పార్టీ అని నిరూపించుకుందన్నారు.

గ్రామసభ ద్వారా అర్హులను ఎంపిక చేయాలి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

- బీఎస్ఎస్ నాయకుల నిరసన

శాయంపేట : ప్రతీ గ్రామంలో గ్రామసభలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇళ్ల అర్హులను ఎంపిక చేయాలని బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మారపల్లి క్రాంతికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు క్రాంతికుమార్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల అర్హుల ఎంపిక ప్రక్రియ గ్రామసభ ద్వారా చేపట్టకుండా ఇష్టానుసారంగా చేపట్టడం సరికాదని అన్నారు. ఈ విషయంపై ఎంపీడీఓను ప్రశ్నించగా తమకు సంబంధం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరుగుతుందని ప్రజలు ఎదురుచూస్తున్నా దానికి భిన్నంగా మండలంలో ఇందిరమ్మ ఇళ్ల అర్హుల ఎంపిక జరిగిందన్నారు. ప్రజాపాలనకు వ్యతిరేకంగా నాయకులు అర్హుల జాబితాలో పేర్లు నమోదు చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు సక్రమంగా గ్రామ సభలు నిర్వహించి ఆమోదంతో జాబితా తయారు చేసి విడుదల చేయాలని కోరారు. అనంతరం గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరుతూ ఎంపీడీఓ ఫణిచంద్రకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సుమన్, విజయ్, సుధాకర్, వెంకయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలోనే చదివించాలి

- హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రావు



బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఐనవోలు : అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ బడిలోనే పిల్లలను చదివించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. మంగళవారం జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఐనవోలు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లతో కలిసి ఐనవోలు శివారు లక్ష్మీపురం గ్రామంలో బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రావు మాట్లాడారు. ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. బీమళ్ల సారయ్య, మహేందర్‌రెడ్డి, లక్ష్మి, విజయ, అశోక్, అంగన్‌వాడీలు రాజేశ్వరి, పద్మ, సమ్మక్క, యశోద, రేణుక, దీపిక తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు



ముగ్గు పోస్తున్న లబ్ధిదారులు

ఆత్మకూరు : మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం లబ్ధిదారులు ముగ్గులు పోసుకున్నారు. మాజీ ఎంపీపీ మార్క సుమలత, కాంగ్రెస్ నాయకులు రజనీకర్, మాజీ సర్పంచ్ ఇమామ్, సయ్యద్ బషీర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సయ్యద్‌మౌల, సురేశ్, సుల్తానా ఉన్నారు.